మిరప పంటకు పరిహారం ఇవ్వాలి : బీఆర్ఎస్

రంగాపురంలో మిరప పంటను పరిశీలిస్తున్న నాయకులు

నల్లబెల్లి/నర్సంపేటరూరల్, జనవరి 12: తెగుళ్లు సోకి మిరప పంట నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మండలంలోని రంగాపురం, రేలకుంట, నందిగామ, ముచ్చింపుల, నారక్కపేట, గోవిందాపూర్‌లో మిరప పంటను బీఆర్ఎస్ మండల నాయకులు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి మాట్లాడుతూ సపాట మిర్చి పంటకు నల్లబెల్లి మండలం పెట్టింది పేరన్నారు. ఈ ఏడాది వెయ్యి ఎకరాల్లో మిరప సాగు చేయగా, ఆకు ముడత, నల్లతామర, బూడిద రంగు పురుగు ఆశించడంతో పంట పూర్తిగా ఎర్రబారి దెబ్బతిన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరాకు రైతు రూ. లక్ష వరకు పెట్టుబడి పెట్టి తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నష్టాన్ని అంచనా వేసి ప్రతి ఎకరాకు రూ. లక్ష పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాలెపు రాజేశ్వర్‌రావు, మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, నాయకులు పాల్గొన్నారు. అలాగే, బీఆర్ఎస్ నర్సంపేట మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ పార్టీ నేతలతో కలిసి మాదన్నపేట, భాంజీపేటలో మిర్చితోటలను పరిశీలించారు. పంట నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఈర్ల నర్సింహరాములు, మోతె పద్మనాభరెడ్డి, కట్ల సుదర్శన్‌రెడ్డి, కడారి కుమారస్వామి, సంపత్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆడబిడ్డలకు వరం కల్యాణలక్ష్మి పథకం

- కేసీఆర్ సంకల్పంతోనే ఈ పథకానికి శ్రీకారం
- సంవత్సరంలోపు వేలేరులో కాంప్లెక్స్ భవనాల నిర్మాణం
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి

వేలేరు : కల్యాణలక్ష్మీ లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

వేలేరు : పేదింటి ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మీ పథకం వరంలా నిలిచిందని, మాజీ సీఎం కేసీఆర్ సంకల్పంతోనే ఈ పథకానికి అంకురార్పణ జరిగిందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం వేలేరులోని రైతువేదికలో తహసీల్దార్ కొమి అధ్యక్షతన 27మందికి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం కల్యాణలక్ష్మి పథకంలో రూ.1,00,116తో పాటు తులం బంగారం ఇస్తామని ప్రకటించిందని, అమలు చేస్తుందో ప్రజలకు స్పష్టతనివ్వాలని కోరారు. వేలేరులో మండల కాంప్లెక్స్ భవనాలను సంవత్సరంలోపు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గతంలో ఈ ప్రాంతానికి సాగునీరు అందిండానికి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య సహకారంతో రూ.104కోట్లు మంజూరు చేయించామని, ఆ పనులు జరుగుతున్నాయన్నారు. మరో ఆరు నెలల్లో పనులను పూర్తి చేసి 365రోజులు రెండు పంటలకు సాగునీరు అందించే విధంగా చూస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సమ్మిరెడ్డి, జడ్పీటీసీ చాడ సరితారెడ్డి, వైస్ఎంపీపీ సంపత్, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు కాయిత మాధవరెడ్డి పాల్గొన్నారు.

పనుల ఆలస్యంపై కడియం అసహనం

హనుమకొండ : స్టేషన్‌ఘన్‌పుర్ నియోజకవర్గంలో పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ పనులు నత్తనడకన సాగుతుండడంపై ఎమ్మెల్యే కడియం శ్రీహరి అసహనం వ్యక్తం చేశారు. పనులను త్వరితగతిన ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గానికి సంబంధించిన పంచాయతీరాజ్ అభివృద్ధి పనులపై హనుమకొండలోని జడ్పీ కార్యాలయంలో ఇంజినీరింగ్ అధికారులతో శుక్రవారం కడియం సమీక్షించారు. మంజూరైన పనులు ఎక్కువ శాతం ప్రారంభం కాకపోవడంపై ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నెల 31తో సర్పంచ్‌ల పదవీకాలం పూర్తి కానున్న నేపథ్యంలో చేసిన పనులను రికార్డ్ చేయాలని ఆదేశించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పనుల పురోగతి, నాణ్యతను పరిశీలించి జూన్ వరకు మొత్తం పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. నెల రోజుల తర్వాత మళ్లీ అధికారులు, ఏజెన్సీలు, ప్రజాప్రతినిధులతో సమీక్షస్తానన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకుల వెల్లడి

నగరానికి జాతీయ స్థాయిలో 101, రాష్ట్రంలో 5వ ర్యాంక్

వరంగల్, జనవరి 12 : కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన స్వచ్ఛ సర్వేక్షణ్-2023 ర్యాంకుల్లో గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్‌కు 101వ ర్యాంకు వచ్చింది. గతేడాది 62వ ర్యాంక్ సాధిస్తే ఈ ఏడాది ర్యాంకు తగ్గింది. రాష్ట్రంలో మాత్రం ఐదో స్థానం దక్కించుకుంది. రెసిడెన్షియల్, మార్కెట్ ప్రాంతాలు, వాటర్ బాడీలు, పబ్లిక్ టాయ్‌లెట్ల శుభ్రతలో వంద శాతం మార్కులు సాధించిన ప్పటికీ చెత్త ప్రాసెసింగ్‌లో 51 శాతం, డంపింగ్ యార్డుల్లో చెత్త శుద్ధి కేటగిరిలో 36 శాతం మార్కులు మాత్రమే వచ్చాయి. ఇంటింటి చెత్త సేకరణలో 99 శాతం మార్కులు, తడి, పొడి చెత్త వేరు చేసే కేటగిరిలో 97 శాతం మార్కులు వచ్చాయి.

ఎంజీఎంకు వరల్డ్ స్ట్రోక్ ప్లాటినం హోదా

వరంగల్‌చౌరస్తా, జనవరి 12 : ఎంజీఎం దవాఖాన మరో అరుదైన ఖ్యాతిని సొంతం చేసుకుంది. పేదలకు వైద్య సేవలు అందించడంలో ఎన్నో అవార్డులు గెలుచుకున్న ఎంజీఎంహెచ్ జనరల్ మెడిసిన్ విభాగంలో ప్రఖ్యాతి గాంచిన అవార్డు అందుకుంది. థ్రోంబోలిటిక్ థెరపీ (బ్రెయిన్ స్ట్రోక్) బాధితులకు అందజేస్తున్న వైద్యసేవలకు ప్రపంచ స్ట్రోక్ సంస్థ భారత్ నుంచి ఉత్తమ పనితీరుకు ప్లాటినం హోదా అవార్డు అందజేసింది. ఈ అవార్డు ప్రతిని ఎంజీఎం జనరల్ మెడిసిన్ విభాగాధిపతి ప్రొఫెసర్లు భిక్షపతిరావు, పవన్‌కుమార్, చంద్రశేఖర్ సూపరింటెండెంట్‌కు శుక్రవారం అందజేశారు. ఈ థెరపీని ఎంజీఎంలో 2016లో అందుబాటులోకి తీసుకొచ్చినట్లు డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు.

'ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా'తో కేయూ ఒప్పందం

హనుమకొండ చౌరస్తా, జనవరి 12 : కాకతీయ విశ్వవిద్యాలయం న్యూఢిల్లీలోని ప్రతిష్టాత్మక 'ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా'తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. దీనికి సంబంధించిన పత్రాలను విశ్వవిద్యాలయం తరపున రిజిస్ట్రార్ శ్రీనివాసరావు, ఆ సంస్థ తరపున సెంట్రల్ కౌన్సిల్ సభ్యుడు సీఎస్ రాజవోలు వెంకటరమణ మార్చుకున్నారు. దీని వల్ల విద్యార్థులకు కంపెనీ సెక్రటరీ రంగంలో శిక్షణ ఇవ్వడానికి ఉపయోగపడుతుందని, ప్లేస్‌మెంట్ అవకాశాలు ఉంటాయని రిజిస్ట్రార్ శ్రీనివాసరావు వెల్లడించారు.

నిట్‌లో అధ్యాపకులకు శిక్షణ

హనుమకొండ చౌరస్తా, జనవరి 12 : వరంగల్ నిట్‌లో యూజీసీ మద్దతుతో ఎన్ఈపీ ఓరియంటేషన్ అండ్ సెన్సిటైజేషన్ ప్రోగ్రామ్‌పై 8 రోజుల శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కోర్సును సెంటర్ ఫర్ టీచింగ్ అండ్ లెర్నింగ్ హెడ్ ప్రొఫెసర్ టీ కిశోర్‌కుమార్ కోఆర్డినేట్ చేస్తున్నారు. నిట్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.

23 నుంచి దూర విద్యాకేంద్రం ఎమ్మెస్సీ మ్యాథ్స్ ఫైనలియర్ పరీక్షలు

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 12 : కేయూ దూర విద్యా కేంద్రం ఎమ్మెస్సీ మ్యాథ్స్ ఫైనలియర్ పరీక్షలు ఈ నెల 23 నుంచి జరుగనున్నట్లు పరీక్షల నియంత్రణాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. కేయూలోని కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి : సీఎండీ

హనుమకొండ సబర్బన్, జనవరి 12 : సంక్రాంతి పండుగ సందర్భంగా పతంగులు ఎగురవేసే సమయంలో జాగ్రత్తగా ఉండాలని ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి సూచించారు. విద్యుత్ తీగలు, సెల్‌ఫోన్ టవర్‌లు ఉన్నచోట పతంగులు ఎగురవేయొద్దన్నారు. ఆరుబయట, ఖాళీ ప్రదేశాల్లో మాత్రమే ఎగురవేయాలని కోరారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s. Shriram Finance Limited, **HANAMKONDA Branch.** I issue the following notice to general public. My client intends to grant loan to **GALI BAL RAJU, S/O. GALI NARSAIAH,** Resident of H.No. 3-15, GGR Pally, Gurijala, Warangal. by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes. Mortgages. Sale Agreements Court Attachments. Court Disputes ect., shall be informed to the address mentioned below in writing within 05 Days days from the date of this notice. Otherwise, later objections not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

వరంగల్ జిల్లా రిజిస్ట్రారు, నర్సంపేట సబ్-రిజిస్ట్రారు గారి పరిధిలో జిల్లా పరిషత్ వరంగల్, మండల పరిషత్: నర్సంపేట, రెవెన్యూ గ్రామం గురిజాల/ గుర్రాల గండి రాజమల్లి గ్రామ పంచాయితీలో వార్డు నెం. 2 లో ఇంటి నెం. 2-51 గల ఆర్.సి.సి. కప్పుతో నున్న ఇల్లు మరియు దానికి చెందిన ఖాళీ స్థలంతో యుక్తంగా మొత్తం విస్తీర్ణం: 506 చ.గ.లు, సరియగు 423 చ.మీ.లు, ఆర్.సి.సి. ప్లింత్ ఏరియా 611 చ.ఫీ.లు, సదరు ఆస్తి యొక్క హద్దులు: ఉత్తరం: మంద బాలయ్య గారి భూమి, దక్షిణము: గ్రామ పంచాయితి రోడ్, తూర్పు: గారి బాలరాజు గారి ఖాళీ స్థలం & కెనాల్, పడమర: బైరబోయిన కవిత & గాలి కట్టయ్య గారల ఇండ్లు.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES, H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HNK, Warangal. Cell: 9849365117

మన సంస్కృతీ సంప్రదాయాలు గొప్పవి : కలెక్టర్

కలెక్టరేట్‌లో ముగ్గులను పరిశీలిస్తున్న సిక్తా పట్నాయక్

హనుమకొండ/వరంగల్/న్యూశాయంపేట : భారతదేశ సంస్కృతీ సంప్రదాయాలు ఎంతో గొప్పవని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్ ఆవరణలో మహిళా ఉద్యోగులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గెలుపొందిన ఉద్యోగులకు ఆమె బహుమతులు ప్రదానం చేశారు. అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, ఐడీవోసి మహిళా ఉద్యోగుల సంఘం ప్రెసిడెంట్ నీరజ, వైస్ ప్రెసిడెంట్ మాధవీలత పాల్గొన్నారు. అలాగే, గ్రేటర్ కార్పొరేషన్ కార్యాలయం ప్రాంగణంలో మెప్మా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. కమిషనర్ రిజ్వాన్ బాషా పాల్గొన్నారు. కాగా, శనివారం కలెక్టర్ ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల ఆవరణలో కైట్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నామన్నారు. అలాగే, సంక్రాంతి పండుగ సందర్భంగా బన్ను న్యూరో హెల్త్ అండ్ రీహాబిలిటేషన్ ఇన్‌స్టిట్యూట్‌లో సంబురాల్లో అడిషనల్ కలెక్టర్ రాధికా గుప్తా పాల్గొన్నారు. కార్యక్రమంలో బన్ను స్పెషల్ స్కూల్ ప్రిన్సిపాల్ కిరణ్‌కుమారి పాల్గొన్నారు.

మద్దిమేడారం జాతరను జయప్రదం చేయాలి

సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

నల్లబెల్లి, జనవరి 12 : మద్దిమేడారం జాతరను అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య సూచించారు. మండలంలోని నాగరాజుపల్లె శివారులో జరగనున్న సమ్మక్క-సారలమ్మ జాతరపై సర్పంచ్ గోనె శ్రీదేవి అధ్యక్షతన శుక్రవారం సమీక్షించారు. ముందుగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, కలెక్టర్ వనదేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రావీణ్య మాట్లాడుతూ జాతర సమయంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ములుగు కలెక్టర్‌తో చర్చించి రోడ్డు పునఃరుద్ధరణకు నిధులు మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జాతర విజయవంతానికి సమష్టిగా కృషి చేయాలని సూచించారు. ఆర్డీవో కృష్ణవేణి, ఈస్ట్‌జోన్ డీసీపీ రవీందర్, తహసీల్దార్ రాజేశ్, ఏసీపీ తిరుమల్, సీఐ కిషన్, డిప్యూటీ డీఎంహెచ్‌వో ప్రకాశ్, ఎంపీడీవో విజయ్‌కుమార్, ఎంపీవో కూచన ప్రకాశ్, ఎస్సై నైనాల నగేశ్, ఆలయ ట్రస్ట్ చైర్మన్ సీతారాంరెడ్డి, పూజారి దురిశెట్టి సమ్మయ్య పాల్గొన్నారు.

పోటీల్లో జిల్లాకు ద్వితీయ బహుమతి

వరంగల్, జనవరి 12: ఎయిడ్స్ నియంత్రణ మండలి నిర్వహించిన జాతీయ స్థాయి క్విజ్ పోటీల్లో హనుమకొండ జిల్లా ప్రభుత్వ బాలిక పాఠశాల (లష్కర్ బజార్) విద్యార్థులు గండి సహస్ర, నలిమెల అక్షయ ద్వితీయ స్థానంలో నిలిచారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో బాలికల జట్టు రాష్ట్రస్థాయి క్విజ్ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచారు. జైపూర్‌లో జరిగిన జాతీయస్థాయి క్విజ్ పోటీల్లో తెలంగాణ రాష్ట్రం తరపున పాల్గొన్నారు. బాలికలను డీఎంహెచ్‌వో అభినందించారు.

విద్యార్థినికి ఆర్థికసాయం

శాయంపేట, జనవరి 12 : మండలంలోని నేరేడుపల్లి జడ్పీహెచ్ఎస్ విద్యార్థిని సయ్యద్ సమీనా నేషనల్ హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైంది. కాగా, సమీనాకు మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాశ్ శుక్రవారం రవాణా ఖర్చుల కోసం రూ.3వేలు ఆర్థిక సాయం అందజేశారు.

సంక్రాంతి వైభవానికి ప్రాణం పోయాలి

బహుమతులు అందజేస్తున్న అభినవ్‌భాస్కర్

హనుమకొండ చౌరస్తా, జనవరి 12 : మరుగునపడుతున్న సంక్రాంతి వైభవానికి ప్రాణం పోయాలనే ప్రయత్నంలో భాగంగా దర్గా కాజీపేట, సోమిడితోపాటు హనుమకొండలోని పలు చోట్ల దాస్యం ప్రణయ్ భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీని నిర్వహించినట్లు చైర్మన్, కార్పొరేటర్ దాస్యం అభినవ్‌భాస్కర్ అన్నారు. విజేతలుగా నిలిచిన 20 మందికి మొదటి బహుమతి రూ.5వేలు, రెండో బహుమతి రూ.3వేలు, మూడో బహుమతి రూ.2వేలు, ప్రత్యేక బహుమతిగా రూ.వెయ్యి నగదు పురస్కారం, జ్ఞాపికను అందించారు. న్యాయ నిర్ణేతలైన లయన్స్ క్లబ్ పద్మజాదేవి బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

సన్‌షైన్ ప్లే స్కూల్‌లో ముగ్గుల పోటీలు

ముగ్గులు వేస్తున్న చిన్నారులు

హనుమకొండ, జనవరి 12: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని హనుమకొండ భవానీనగర్‌లోని సన్‌షైన్ ప్లే స్కూల్‌లో శుక్రవారం ముగ్గుల పోటీలు, బొమ్మల కొలువు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు సంప్రదాయ దుస్తుల్లో అలరించారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ నరేశ్ గుప్తా, టీచర్లు శ్రీలేఖ, సునీత, కుసుమ రమ్య, మాధవి, సంపూర్ణ, శోధన పాల్గొన్నారు.

ఏకశిల డీజీ స్కూల్‌లో..

ముగ్గులను పరిశీలిస్తున్న బేతి కొండల్‌రెడ్డి

ఖిలావరంగల్, జనవరి 12: శివనగర్‌లోని ఏకశిల డీజీ స్కూల్‌లో శుక్రవారం రంగోళి ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో వచ్చి ముగ్గులు వేశారు. స్కూల్ డైరెక్టర్ బేతి కొండల్‌రెడ్డి గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. వైస్ ప్రిన్సిపాల్ లవకుమార్, టీచర్లు పాల్గొన్నారు.

'మాదిగలను మోసం చేసిన బీజేపీ'

హనుమకొండ, జనవరి 12 : కేంద్రంలోని బీజేపీ ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పి మాదిగలను మోసం చేసిందని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలని టీఎస్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ పిలుపునిచ్చారు. హనుమకొండ నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్‌లో ఇల్లందుల రాజేశ్ అధ్యక్షతన శుక్రవారం ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యకర్తల సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఎస్సీ వర్గీకరణ కోసం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి బిల్లుకు చట్టబద్ధ కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రాష్ట్ర నాయకుడు ఇద్దునూరి యాకయ్య, జాతీయ నాయకుడు రామంచ సారన్న, రాష్ట్ర సీనియర్ నాయకుడు చిన్న స్వామి తదితరులు పాల్గొన్నారు.

మిర్చి యార్డు సందర్శన

కాశీబుగ్గ, జనవరి 12: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌లోని మిర్చి యార్డును శుక్రవారం మార్కెటింగ్ శాఖ అధికారుల బృందం సందర్శించింది. ఈ సందర్భంగా హార్టికల్చర్ విశ్వవిద్యాలయం, హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్, అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్, మార్కెటింగ్ శాఖ అధికారులు మిర్చి నాణ్యత, ధరను పరిశీలించారు. అంతర్జాతీయ మార్కెట్‌లో మిర్చి డిమాండ్, ధరలు, మిర్చి నాణ్యత, రైతుల సమస్యలను సేకరించారు. అలాగే, వరంగల్ జిల్లాలోని పలు మండలాల్లో మిర్చి తోటలను సందర్శించి పంట నాణ్యత, రైతుల సమస్యలను క్షేత్రస్థాయిలో అడిగి తెలుసుకున్నారు. వరంగల్ జేడీఎం ఎన్నారపు మల్లేశం, జేడీఏ సుజాత, పీజేటీఎస్ ఏయూ సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్‌జీ రహమాన్, హార్టికల్చర్ డీడీహెచ్ ఎన్‌వీ మధుసూదన్, డీఎంవో పాలకుర్తి ప్రసాద్‌రావు, సైంటిస్ట్ సురేశ్, హైదరాబాద్ మార్కెటింగ్ ఉన్నతశ్రేణి కార్యదర్శి శ్రీనివాస్, వరంగల్ కార్యదర్శి సంగయ్య, హార్టికల్చర్ సిబ్బంది తిరుపతి, ఎస్ శంకర్, చాంబర్ ప్రధాన కార్యదర్శి మాడూరి వేదప్రకాశ్, వ్యాపారులు రాజేశ్, సాంబయ్య, రామ్‌ప్రసాద్, సతీశ్ పాల్గొన్నారు.

కొత్తకొండ జాతర ఏర్పాట్ల పరిశీలన

భీమదేవరపల్లి, జనవరి 12 : కొత్తకొండ జాతరలో కల్పించిన సౌకర్యాలను శుక్రవారం అదనపు కలెక్టర్ రాధికా గుప్తా పరిశీలించారు. క్యూలైన్ల కోసం ప్లై ఓవర్లు, కుమ్మరి బోనం, చలువ పందిళ్లు, ఆర్టీసీ బస్టాండ్ సెంటర్‌ను పరిశీలించారు. భక్తులకు ఏర్పాటు చేసిన సదుపాయాలపై ఈవో కిషన్‌రావు వివరించారు. అనంతరం వీరభద్రస్వామి ఆలయంలో పూజలు చేశారు. అర్చకులు ఆమెకు స్వామివారి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో ఆర్డీవో రమేశ్, డీటీ వేణుగోపాల్, ఎంపీడీవో భాస్కర్, ఎంపీ వో నాగరాజు, అర్చకులు రాజయ్య, రాంబాబు, శరత్‌చంద్ర పాల్గొన్నారు.

సంగెం పీఏసీఎస్ చైర్మన్ తండ్రి మృతి

నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే చల్లా

అంతిమ యాత్రలో పాల్గొన్న చల్లా ధర్మారెడ్డి

సంగెం/గీసుగొండ, జనవరి 12 : పీఏసీఎస్ చైర్మన్ వేల్పుల కుమారస్వామి తండ్రి చేరాలు మృతిచెందారు. సమాచారం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శుక్రవారం తిమ్మాపురం గ్రామంలో చేరాలు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అలాగే గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ గొర్రెకుంట గ్రామానికి చెందిన కోవ లక్ష్మి, పాలకుర్తి వేణుగౌడ్ కుటుంబాలను పరామర్శించారు. కార్పొరేటర్ మనోహర్ పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా నిలుస్తా : అరూరి

బాధితులను పరామర్శిస్తున్న అరూరి రమేశ్

కాశీబుగ్గ, జనవరి 12: బీఆర్ఎస్ కార్యకర్తలకు అండగా నిలుస్తానని పార్టీ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ అన్నారు. సాయిగణేశ్‌కాలనీకి చెందిన బీఆర్ఎస్ 14వ డివిజన్ మహిళా అధ్యక్షురాలు బాణాల సుశీల భర్త సత్యనారాయణ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. ఈ సందర్భంగా శుక్రవారం మృతుడి చిత్రపటానికి అరూరి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట నాయకులు పత్రి రాజపోశాలు, కుసుమ లింగమూర్తి, పత్రి సుభాష్, గంధం గోవిందు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

దామెర, జనవరి 12 : మండలంలోని ఊరుగొండ, దామెర సబ్‌స్టేషన్ల పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు ఏఈ గుర్రం రమేశ్ శుక్రవారం తెలిపారు. నెలవారీ మరమ్మతులో భాగంగా ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12గంటలకు సరఫరాను నిలిపివేస్తామని పేర్కొన్నారు.

ప్రకటన

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, మా క్లయింటు శ్రీ ఆవుల శ్రీనివాస్ తండ్రి కొమురయ్య మరియు శ్రీ బండి సుధాకర్ తండ్రి మల్లయ్య గార్లు వరంగల్ జిల్లా, రంగాశాయిపేట శివారు వద్దగల సర్వే నం.లు 185/B, 190/A & 225/Bలోని ఎ.9.07 గుంటల విస్తీర్ణం, సరిహద్దులు: తూర్పు: రావుల బాలరాజు & ఇతరుల భూమి, పశ్చిమం: బండి కుమారస్వామి, దయాకర్ రావు భూమి, ఉత్తరం: కె. మల్లయ్య భూమి & రోడ్, దక్షిణం: రోడ్ గల దానికి సంబంధించి తమ పేరున అమలుచేయబడిన విక్రయ ఒప్పందం, తేది: 08-02-2002 యొక్క నిర్దిష్ట ఆచరణ సహాయార్థం సీనియర్ సివిల్ జడ్జి, వరంగల్ గారి సమక్షంలో దాఖలు చేయబడి పెండింగులో ఉన్న కొత్త O.S.No. 643 of 2022కి సంబంధించిన O.S.No. 176 of 2004 (పాత)లో ఇప్పటికే దావా వేసియున్నారు.
అట్టి దావా పెండింగులో ఉన్నది మరియు గౌరవనీయ న్యాయస్థానం యొక్క ఆదేశాల మేరకు, మా క్లయింటు న్యాయస్థానం సమక్షంలో మొత్తం విక్రయ ప్రతిఫలంను ఇప్పటికే చెల్లించడం జరిగింది. సదరు విషయం న్యాయస్థానం విచారణలో ఉన్నది. అయితే, ఇపుడు మా క్లయింట్ల హక్కులను కాలరాస్తూ మూడవ పార్టీల పేరున పైన తెలిపిన ఆస్తి అన్యాక్రాంతంగావింప జరుగుతున్నదని తెలియచ్చినది. మూడవ పార్టీలకు పై సదరు ఆస్తి అన్యాక్రాంతం గావింపకుండా అసలు ప్రతివాదులు (వారి యొక్క న్యాయ ప్రతినిధులందరు ప్రస్తుతం దావాలో ఉన్న పార్టీలు)ను నిషేధిస్తూ గౌరవనీయ న్యాయస్థానం ద్వారా జారీచేయబడిన I.A.No. 397 of 2004, తేది: 24-02-2005లో ఉత్తర్వుల ప్రకారం ఇప్పటికే ఒక నిషేధ ఉత్తర్వు ఉన్నది. సదరు ఉత్తర్వు న్యాయ సమ్మతంగా అమలులో ఉన్నది. ఏవిధంగానైనా సదరు ఆస్తితో లావాదేవి కుదుర్చుకునే ఎవరైనా తమ సొంత వ్యయ ప్రయాసతోకూడిన నష్టభరణ బాధ్యతపై అలా చేసుకోవచ్చు మరియు అవి వారిపై కోర్టు ధిక్కారం ఉత్తర్వు జారీచేయబడేందుకు దారి తీయవచ్చు.
అందువలన ఈ ప్రకటన ఇవ్వడమైనది.
తేది: 08-01-2024
సం/- సి.ఎ.ఆర్. శేషగిరి రావు,
శ్రీమతి జయ శేషగిరి రావు, ఎన్. నాగేశ్వర్ రావు
వాదుల తరపు న్యాయవాదులు
కాకతీయ కాలనీ, హనుమకొండ

APGVB ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
రాంనగర్ శాఖ, వరంగల్ అర్బన్ జిల్లా, రీజినల్ ఆఫీస్ : వరంగల్

స్వాధీనతా ప్రకటన
రూల్ 8(1) క్రింద (స్థిరాస్తి కొరకు)

దిగువ సంతకందారు **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, రాంనగర్ శాఖ, హన్మకొండ జిల్లా** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సెం.3 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి దిగువ తెలిపిన రుణగ్రహీత: **శ్రీ అకోజు రవి, తండ్రి అకోజు బ్రహ్మయ్య** మరియు **శ్రీమతి అకోజు స్వరూప, భర్త రవి** మరియు **శ్రీ అకోజు సందీప్, తండ్రి అకోజు రవి,** R/